రాగం :

తాళం : ఆది (క), కహరువా (హిం)

రచన : కీ॥శే॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి

సంగీతం : కీ॥శే॥ మల్లిక్

గానం : బృందగానం

# 29. పోదామా విల్లిపుత్తూరు

ప॥ పోదామా విల్లిపుత్తూరు - చూదామా పెరియాళ్వారు

శ్రీదయితుని పెండ్లాడేనే మన - చూడి కుడుత నాంచారు

చ॥1 బృందారక సందోహముతో - వందారుమౌని బృందముతో

పెందిరువడిపై పెరుమాళ్ళే - శ్రీ మందిరమును విడి తరలేనే

చ॥2 తులసీవనిలో మొలకయటే - అల హరి కౌగిలి చిలుకయటే

వెలసి నెయ్యమున విష్ణుచిత్తుల - నిలయ దీపమై వెలిగెనటే

చ॥3 విరజానది కావేరియటే - పరమపదము శ్రీరంగమటే

వరు డా రంగేశ్వరుడె కదా - మన సిరి ఆండాళ్ళే వధువు కదా